# శూన్య ఫలితం– అద్భుత పరిణామం!

ఓ ప్రపంచమా? ఎటు నీ పయనం? ఎవరెన్ని చెప్పినా ఒకదేశంలోనైతే అధికార వర్గీయులకు, సంపన్న కుటుంబములకూ సర్వం కరతలామలకం – పేదవానికోసం పెదవిచేటు– అయినా అందరు అతడి కోసమే కన్నీరు కార్చేది! ప్రపంచంలో నైతే సంపన్నరాజ్యాలముందు వర్ధమాన రాజ్యాలసంగతి దిగదుడుపు. మొదటి విషయంలో ఆయాదేశాలలోని పేదలు, పేదరాండ్రు తమ విముక్తికై చేతనైన విధంగా పాటుపడతారు. ఇక రెండవ విషయం నైరోబీలో గత్యంతరంగా రజా వైనది.

## □□ చుండి జగన్నాథం □□

నెదర్లాండ్సు, స్వీడెన్, కెనడారాజ్యాలు వర్ధమానసీమల కోర్కెలను సానభూతితో పరిశీలించినవి. సాధారణంగా సోషలిజం–డెమాక్రసీ అవినాభావ సంబంధం కలిగి వుండే నార్వే, డెన్మార్క్, స్వీడెన్, ఆస్ట్రియా, మెక్సికోవంటి రాజ్యాలే వర్ధమాన రాజ్యాలకు నిజమైన మిత్రులు. మిగిలినవన్నీ తమ సంపన్న స్థితికి ఆవగింజంత భంగం రాకుండా వీలైతే వర్ధమానసీమల మార్కెట్లను లాభసాటిబేరం చేసుకోడానికి ప్రయత్నిస్తున్నవి.

తమ బాతీమాదాయంలో ఒక్కశాతం మేరకు సాయం సంపన్నరాజ్యాలు వర్ధమాన సీమలకు ఏదోఒక రూపంలో అందించవలెనని విజ్ఞానంతో దశాబ్దంనుంచీ హితబోధచేస్తున్నా, ఆ రాజ్యాలు ఆ మేరకైనా సహాయపడడంలేదు నాల్గు వారాలపాటు నైరోబీలో (ఆఫ్రికాసీమలో) సంపన్న–వర్ధమాన రాజ్యాలు గుమికూడి వ్యాపందనస్థ అద్వర్యాన వ్యాపారాది చర్చలు జరిపి, శూన్యమైన ఫలితాన్ని సాధించినవి అద్భుతమైన పరిణామం!

పాశ్చాత్య సంపన్నరాజ్యాలకు ప్రాగ్దిశనవున్న ఎర్రటిసీమలకు పూర్వం వైరిధ్యాలెక్కువగా వుండేవి. అట్టి పరిస్థితిలో వర్ధమాన సీమల బాధలనుగూర్చి ఎర్రటిసీమలు గట్టిగా ప్రచారంచేసేవి. కాని, ఆ సీమలు కూడా పాశ్చాత్యరాజ్యాలతో సఖ్యాన్ని కోరుకుంటున్నవి. ఆ రాజ్యాలతో వ్యాపారాది సంబంధాలను, స్నేహాలను పెంచుకుంటున్నవి. అంతేగాక, ఒక్క సోవియట్ యూనియన్ మినహా మిగిలిన ఎర్రటి సీమలకు వర్ధమాన రాజ్యాలకు విశేషంగా సాయపడగల స్తోమత లేదు. అవి కూడా ఒకటిరెండడుగులు ముందుకువేసిన వర్ధమాన రాజ్యాలే–ఒక విధంగా!

సోవియట్ యూనియన్ మందిగానే సాయంచేస్తుందికాని ఆ సాయంతోపాటు వచ్చే సలహాదార్లు ఒకదశలో సాయం పొందిన సీమను కలవరపరుస్తారు. సలహాదార్లదోషం అందులో ఏమీలేకున్నా, వారి వెనకవున్న రాజ్యానికిగల శక్తియుక్తులు, సాయుధబలం, రాజ్యప్రతిష్ఠ కలవరానికి కారణాలు కావచ్చును. వెంటనే, సాయం పొందినదేశాలు ఏకదాటి తెప్పతగలవెట్టిన పద్ధతిలో ప్రవర్తిస్తున్నవి

ఇందువలన కూడా, వర్ధమానసీమలలో అధిపతులైన ధూర్తులతో నిస్సంకోచంగా వ్యవహరించడానికి సోవియట్ యూనియన్ జంకవచ్చును.

పైగా రష్యాచేసిన సాయపు విధానంలో రంధ్రాన్వేషణచేసి, దాని 'ఎర్రటిసామ్రాజ్యవాదం' (Social imperialism) నిందనీయమని చైనా అడ్డు–అపూలేకుండా పొద్దస్తమానం ఒకటే ప్రచారం!

ఇటువంటి స్థితిలో రష్యా పెద్దయెత్తున వర్ధమానసీమలకు సాయంచేయడానికి సహజంగా సంకోచిస్తుంది' అనా అడిగిన సీమలకు ఆ రాజ్యం ఆశాభంగం కలిగించడం లేదు. ప్రపంచ శాంతికోసం అమెరికావంటి వైరితోకూడా వీలైనంత సఖ్యంగా వుంటున్నది ఇది గమనార్హం.

. . .

ఆ నైరోబీలోకూడిన బడుగుదేశాలన్నీ కలిసి అల్జీర్సునగరంలో అలీనసీమల సమావేశం పేరిట కలిసి తమ రాజకీయ, సైనిక స్థితులను చర్చించుకున్నవి.

అల్జీర్స్ (అల్జీరియా రాజధాని. అల్జీరియా అరబ్బీసీమ, ఉత్తరాఫ్రికాలో ఉనికి, ప్రస్తుతం సోవియట్ యూనియన్‌తో సఖ్యంగావున్నది). చర్చలవల్ల, చర్చించిన దేశాలకు కొంత ఊరట కలిగింది. ఆవేదనను వెల్లడిచేసుకోడానికి, తమ సంఘీభావాన్ని ప్రదర్శించడానికి, అగ్రరాజ్యాలన్నింటికీ తమ స్వతంత్ర ప్రతిపత్తిని గూర్చి గుర్తుచేయడానికి అల్జీర్స్ చర్చలు పనికివచ్చినవి.

ఏ కూటమితోగానీ మిలిటరీ సంబంధాలుగలసీమ అలీనంగా పరిగణింపబడదని అల్జీర్సులో అన్నారు.

ఇదంతా బాగానేవుంది. కాని, అలీన రాజ్యాలమధ్య ఎక్కువ సామీప్యం, సానుభూతి, పుష్టికరమైన బాంధవ్యాలు కావలసి వున్నవి. అలీనసీమల సమష్టిబలం ఇంకా ఎక్కువగా ప్రదర్శితం అయితేగాని, ఈ సీమల ప్రభావం గణనీయంకాదు.



గత 24 తేది గోపూరులో జరిగిన సన్మానసభలో మంత్రి అనం వెంకటరెడ్డి ప్రఖ్యాత సెక్సాఫోన్ విద్వాంసుడు జరుగుమల్లి వెంకయ్యకు సింహతలాటం తొడుగుతున్నారు. ఈ సందర్భంలోనే వెంకయ్యకు సెక్సాఫోన్ వాయిద్య సంగీత శిరామణి అనే బిరుదప్రదానంకూడా జరిగింది.

రాబోవు కొలంబో (శ్రీలంక) సమావేశంలో అలీనసీమల ముఖ్యులు తమతమ దేశాలమధ్య మరింత పటిష్ఠ సంబంధాలు పెంచుకునే విషయమై ఆలోచింతురుగాక!

. . .

ఇక మనదేశానికి వస్తాం. మనం చైనాతో మంచి సంబంధాలను పెంచుకుంటే అది రష్యాకు విరుద్ధంకాదని మన ప్రధాని స్పష్టీకరించింది. అదేవిధంగా తమదేశం చైనాతో సన్నిహితంగావుంటే అది భారత దేశానికి విరుద్ధంకాదని పాక్ ప్రధాని భుట్టో ప్రకటించాడు చైనా–భారతదేశాలు సత్సంబంధాలను పెంచుకుంటే పాక్ ప్రజలకు ఆనందదాయకమేగాని దుఃఖకరం కాదని భుట్టో మనకు అభయమిచ్చినాడు.

కాశ్మీర్ విషయమై తాను చేసిన ప్రస్తావనకు నిరసనగా చైనాలోని భారత దౌత్య కార్యాలయాధికారి సభలోనుంచి లేచిపోవడం చిన్నపిల్లల పోకిరితనం వంటిదనీ, దానికి తానేమీ ప్రాధాన్యం ఇవ్వలేదనీ కాశ్మీర్ సమస్యను విడనాడి ఇండియాతో పాకిస్థాన్ సఖ్యాన్ని కోరలేదని ఆయన తెలియచేశాడు.

చైనా పుష్కలంగా యుద్ధవిమానాలను పాకిస్థాన్‌కు ఇస్తుందని తెలిసింది. అంతేగాక, కాశ్మీర్‌వంటి సీమల ప్రజల స్వయం

—రెండవ 8వ పేజీ


## పి. ఆర్. ఆర్ అండ్ వి. యస్.
### ప్రభుత్వ కళాశాల
### విడవలూరు - నెల్లూరుజిల్లా.

పై కళాశాలలో ఈ క్రింది తరగతులకు 1–7–76 తేదినుండి అడ్మిషన్లు జరుగును. అప్లికేషను మరియు ప్రాస్పెక్టసు కావలసినవారు రూ. 1 కాలేజి ఆఫీసునందు కట్టి పొందవచ్చును. పోస్టుద్వారా వేయువారు రూ. 1 మనియార్డరు ప్రిన్సిపాల వారిపేరుతో పంపుతూ, సొంత చిరునామాగల పోస్టేజి అంటించినకవరు పంపవచ్చును.

3 సంవత్సరముల డిగ్రీకోర్సు. తెలుగు మీడియం

బి. యస్‌సి: 1. మాథమాటిక్స్-ఫిజిక్సు-కెమిస్ట్రీ
2. బాటనీ-జూవాలజీ-కెమిస్ట్రీ

బి. కాం,

2 సంవత్సరముల ఇంటర్మీడియట్ కోర్సు: తెలుగుమీడియం
1 మాథమాటిక్స్ మరియు ఫిజికల్ సైన్సు 2. బైలాజికల్ సైన్సు మరియు ఫిజికల్ సైన్సు 3. కామర్సు-ఎకనామిక్సు మరియు సివిక్సు

టి. నిత్యానందం బి. ఏ.సి. (ఆనర్సు)
ప్రిన్సిపాలు - ఇన్‌చార్జి.





# జనజీవితాన్ని అర్థంచేసుకోవాలి; దాన్ని ప్రతిబింబించాలి; జర్నలిజం సార్థకత అప్పుడే!

'జమీన్ రైతు' వ్యవస్థాపకుడు, తొలి సంపాదకుడు నెల్లూరు వెంకటరామానాయుడు స్మృతిచిహ్నంగా మూడేళ్ళ క్రితం మేము ప్రారంభించిన 'రామానాయుడు అవార్డు' ఈసారి 'ఆంధ్రప్రభ' వారపత్రిక సంపాదకుడు విద్వాన్ విశ్వం స్వీకరించారు. రామానాయుడుగారి జన్మదినం-జూన్ 3 తేదీన టౌన్‌హాల్లో శ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి అధ్యక్షతన ఈ అవార్డు ప్రదానోత్సవసభ చాలా సింపుల్‌గా జరిగింది.

'జమీన్ రైతు' ట్రస్టుబోర్డు అధ్యక్షుడు శ్రీ పి. వి. రమణారెడ్డి స్వాగతించారు. సభాధ్యక్షుడు బాలకృష్ణారెడ్డి - రామానాయుడుగారితో తన తొలిపరిచయం, 1938 ప్రాంతాల్లో తన సంస్థను ఆయన విమర్శించడం, తాను ఆయనకు నోటీసివ్వడం, తర్వాత కొందరు మిత్రులతో కలిసి ఆయన వారాడుకొచ్చి సంస్థను చూడడం, అప్పట్నుంచీ తనను ప్రోత్సహించడం వగైరా పాతసంగతులు నెమరుకుతెచ్చారు.

తర్వాత శివారెడ్డి, పొరతింది వేంకట సుబ్రహ్మణ్యం, జక్కా వెంకటేశ్వరుడు పద్యాలుగేయాలుచదివారు. శ్రీ బండి నాగరాజా రామానాయుడు పాటలనుగూర్చి చదివిన వ్యాసం గతవారం సంచికలో ప్రచురించాము.

విద్వాన్ విశ్వంగారు చాలా ముక్తసరిగా ఉపన్యసించారు. అర్థగంటలో ముగిసిపోయిందా ప్రసంగం. ఐతేయేం- మెదడుకు కావలసినంత మేత! మొత్తం పత్రికారంగాన్ని, పత్రికారచయితల తీరుతెన్నులను సింహావలోకనం చేశారా అనిపించింది.

**రామానాయుడు జయంతి సభలో విద్వాన్ విశ్వం**

జర్నలిజం మనజాతీయోద్యమంలో ఒక భాగంగా, ఒకశాఖగా వచ్చింది. అంతకు మునుపు గతశతాబ్దపు చివరిదశలో-మన దేశంలో సాంస్కృతిక పునర్వికసనానికి గొప్పకృషిజరిగినప్పుడు దానికి పత్రికా వ్యాసంగం ఒక ప్రతిధ్వనిగా వుండేది. కందుకూరి, గురజాడ, కొమర్రాజు తదితర వైతాళికులు ఆరంభించిన మహోద్యమంలో జర్నలిజం ఒకప్రధానాంగంగా వుంటుండేది. అప్పుడ్యమ నాయకులందరికీ పత్రికలుండేవి; వాటిద్వారానే తమభావాలను వెలిబుచ్చి జాతిని జాగృతం చేసేవారు.

ఆరోజుల్లో జర్నలిస్టుకొక లక్ష్యశుద్ధి వుండేది. ఒకవీరావేశంతో వ్రాసేవారు. తాము వ్రాసే ప్రతిఅక్షరం దేశానికి, దేశప్రజలకు మేలుచెయ్యాలనేదీక్షతో, 'మిషనరీ'లా పనిచేసేవారు. అప్పటి సామాజిక రాజకీయ పరిస్థితులు ఈనాడులేవు. వాటితో పాటు జర్నలిజం విలువలుకూడా మారిపోయాయి. ఈనాడు జర్నలిజం అన్నదొక వృత్తిగా పరిణమించింది. ఇటువంటి పరిణామం ప్రతికళకు, సాంకేతిక విద్యకు, శాస్త్రానికి వస్తుంది; తప్పదు. ఐతే దాని వెనుక చిత్తశుద్ధివుండాలి. ఎందుకోసం వ్రాస్తున్నాం, ఎవరికోసం చేస్తున్నాం-అనే సామాజికదృష్టి వుండాలి.

—తరువాత 8 వ పేజీలో



రామానాయుడు అవార్డును స్వీకరిస్తున్న విద్వాన్ విశ్వం.

## మరపురాల పేరు మాసిపోల!

– శివారెడ్డి –

ఎవరీ రామానాయుడు?
నవయుగ వైతాళికుండు, నాటుపురము మా
నవతావాది, రసజ్ఞుడు,
కవి రచయిత తెలుగుజాతి కాణాచియహో!

రామానాయ్డు అతేయుడు
అమాదిరి జర్నలిస్టు అంతటినేర్పు
దీమాగల్గిన పురుషుడు
యీమీదట పుట్టబోడు యీనెల్లూరన్.

జంకడు శివుడికి, యముడికి,
బొంకడు కలనేని ఎంతబుద్ధికాలి మా
వెంకట్రామానాయుడు
కింకవులకు యగునె యతనకీర్తింపంగా!

మామూలు రైతుబిడ్డడు,
సామాన్యుడు రామానాయ్డు,
స్వయంకృషిచే
యీమాదిరి పైకొచ్చిన
ధీమంతుడు తెలుగునాట దిక్కెవ్వరురా?

పాడుబడియె నాటుపద్యాలుగిద్యాలు
మాటుమణిగె రాణి వధుకవాణి,
నర్మగర్భితాలు నానుడ్లు అపురూప
మాయె నాయ్డుగారు అరుగ దివికి!

కలసిపొయ్యె నాయ్డు కాలప్రవాహంలో
కరిగిపొయ్యె దివికి కదిలిపొయ్యె
ఇంకె యించుమించు రెండుదశాబ్దాలు
మరపురాల పేరు మాసిపోల!

చల్లవెయ్యనోడు నెల్లూరుమువ్వట్ల
చదువనోడు, మోదసాగరంలో
మునిగితేలనోడు మున్ను ఆరోజుల్లో
ఆంధ్యుడెవడులేడు అడిగిచూడు.

కలమెత్తినాడ కదలు ముల్లోకాలు
అందకారు పగర గుండెకాయ,
వేదికెక్కినాడ వెలలేని ముత్యాలు
ద్రుగులియు సభకు వెల్లు బులియు!

పాతికేళ్ళమేటి స్వాతంత్ర్యపోరుల్లో
పన్నుగేడు జర్నలిష్టులందు
నాయుడంటిమనిషి నాటికగపళ్ళ
యింతవరకు తెలుగు యేరియాలో!

ఎందరు బుట్టల గిట్టల
వందలు యెడిటర్లు, తెలుగు
వారలలో నీ
యందము చందము నాయుడి
యందుంగల నేర్పుకూర్పు లబ్బదెవరికిన్.

నాయుడుగాథ అగాధము
ఆయయ్య చరిత్ర చెవులకింపు కనిరే,
యీయెడనేదో నేపా
రాయణగావిస్తి వొక్కరవ్వింతిపిస్తి!

అయ్యా రామానాయుడు!
యియ్యెడ నినుగూర్చి వ్రాసితి తోలితో,
వెయ్యేల దీనభవ్యం
బయ్యెను మారైతమేలు అదె పదివేలా!

### విద్వాన్ విశ్వం

విశ్వమన్న పేరు వినినోడు యిప్పట్లో
తెలగునాట నిన్ను తెలియనోడు
అస్సై కానరాడు, అవకాశమొద్వార
వ్రాస్త నిన్నుగూర్చి వస్తసెలవు.

★

ఆమోదాన 'జమీను రైతు'వెడు చీ
వ్యక్తృత్వతికన్నాని, తా
మోమోటుయును బూపనోవక నిజం
బల్వాయు చాపత్రికన్
నీమంబొప్పగ తెనుగుగడ్డ వయినన్
నిండారగాజేసె, శ్రీ
రామానాయుడు; కీర్తి మల్లికలు పా
రంజిల్లె నెల్లూరుపై.

—జక్కా వేంకటేశ్వరుడు.



రమానాయుడు జయంతి సభలో జర్నలిజంపై ఉపన్యసిస్తున్న విద్వాన్ విశ్వం.
సభాధ్యక్షుడు పద్మశ్రీ బాలకృష్ణారెడ్డి.


# రైతులారా!

## ఆంధ్ర దేశంలో విజయ్ ఎరువుల ప్రస్తుత ధరలు మీకు తెలుసా?




## మీ పైర్లకు అవసరం విజయ్

మద్రాస్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
ఏరియా ఆఫీస్
44, శాంతినగర్, హైదరాబాదు-500 028

VIJAY
MADRAS FERTILIZERS

* పై ధరలు, అమ్మకపు పన్నులతో సహా



గూడూరు సంస్కృతి సమ్మేళనంవారు ఊర్వశి శారదను ఘనంగా సన్మానించారు. శారదకు ఇటు అటు శ్రీమతి దొడ్ల దేవకి, శ్రీమతి చేవెళ్ల వనజాక్షమ్మ, పటంక్రింద దొడ్ల భాస్కరరెడ్డి.

# అంతర్జాతీయ చలనచిత్రోత్సవాలకు వెళుతున్న చిత్రాలు ఇంతవరకు ఇండియాను ప్రతిబింబిస్తున్నాయి!

ఇండియానుండి చిత్రాలు పాల్గొన్న రెండు అంతర్జాతీయ చలనచిత్రోత్సవాలు యీ వారంలో ముగిశాయి.

అందులో ముఖ్యమైనది తాష్కెంట్ చలనచిత్రోత్సవం. ఇండియానుండి మొత్తం మదరాసు వారయితేనేం, బొంబాయి వారయితేనేం, కలకత్తావారయితేనేం, షుమారు 20 మందితోకూడిన చక్కని ప్రతినిధివర్గం తాష్కెంట్ చలనచిత్రోత్సవానికి

**•• 'జెమిని' ••**

వెళ్ళింది. ఈ ప్రతినిధివర్గాన్ని సమాచార శాఖామంత్రి శ్రీ వి. సి. శుక్లా నడిపించారు. బొంబాయినుంచి రాజ్‌కపూర్ కుటుంబం అంతా తరలివెళ్ళింది. రష్యా ప్రేక్షకుని దృష్టిలో ఇండియా అంటే రాజ్‌కపూర్ అనీ, లేదా, రాజ్‌కపూర్ అంటే భారత దేశమేనని ఒక నమ్మకం. రాజ్‌కపూర్ దర్శనార్థం లక్షలాది రష్యనులు గంటలు తరచు వేచివున్నారట... అలాగే మదరాసునుండి తారలు జయచిత్ర, మంజు భార్గవి, నిర్మాతలు రామానాయుడు, దర్శకులు తాతినేని ప్రకాశరావు ప్రభృతులంతా వెళ్ళారు. దక్షిణాదినుంచి యీ చలనచిత్రోత్సవానికి ఎన్నికైన మూడు చిత్రాల్లోను రెండు తెలుగుభాషాచిత్రాలు (కాలంమారింది, సోగ్గాడు) కావటం ఒక రకంగా తెలుగు పరిశ్రమకే గర్వకారణం. కాని యీ తాష్కెంట్ చలనచిత్రోత్సవం పోటీచిత్రోత్సవంకాదు. ఎన్నికైన ప్రతి చిత్రాన్ని అక్కడ ప్రదర్శించటం జరుగుతుంది.

అలాగే మరో అంతర్జాతీయ చలనచిత్రోత్సవంకూడా యిప్పుడే ముగిసింది. కేన్స్ చలనచిత్రోత్సవం అది. ఈ చలనచిత్రోత్సవం పోటీ ఫెస్టివల్ కావటంవలన అయితేనేమి, యిందులో ప్రపంచంలో అన్నిదేశాలకు స్థానం యివ్వటంవలన అయితేనేమి, యిందులో ఇండియానుండి ఒకేఒకచిత్రం మాత్రమే పాల్గొన్నది. ఆ చిత్రం పేరు "నిషాంత్". సాధారణంగా యిలాంటి అవకాశాన్ని ఏ సత్యజిత్ రాయ్ తీసిన బెంగాలీ చిత్రానికో వెళ్ళటం అలవాటు అయిన యీరోజుల్లో, ఆ అలవాటుకు భిన్నంగా "నిషాంత్" వంటి హిందీచిత్రం యిండియానుంచి వెళ్ళటం ఆనందదాయకమే అయినా—

"నిషాంత్" చిత్రం చూశాక, యిదే 'ఇండియా'అని విదేశీయులు నమ్మితే అది కేవలం భారతీయుల దురదృష్టం అవుతుంది. భారతదేశానికి సినిమాచరిత్రను చేయగలిగిన అవకాశం యింతకన్నా వేరే వుండబోదు. బొంబాయికి చెందిన అడ్వర్టైజ్‌మెంట్ ఫిలిమ్‌మేకర్ శ్రీశ్యామ్ బెనగల్ దర్శకత్వం వహించిన చిత్రం 'నిషాంత్'. "నిషాంత్" అంటే "నిశాంత్రి" అని కొంతవరకు అర్థం చెప్పుకోవటానికి అవ

—తరువ 10వ పేజీలో


## పార్లపల్లి పంచాయతి

## టెండరు నోటీసు

పార్లపల్లి పంచాయతీకి ఈదిగువ కనబరచిన పనులకుగాను పార్లపల్లి గ్రామపంచాయతి సర్‌పంచ్‌గారిచే సీలువేసిన టెండర్లు తే 20—6—76 ది నాడు సాయంకాలం 4 గంటలవరకు స్వీకరించబడును. ధరావత్తు చెల్లించని టెండర్లు గడ్డితకాలములో రాని టెండర్లు నిరాకరించబడును. ఇతరవిషయములు పంచాయతీకార్యాలయములో తెలుసుకొనవచ్చును.

| వరుస నెం | పని వివరము | ఎస్టిమేటు మొత్తం | చెల్లించవలసిన ధరావత్తుమొత్తం |
|---|---|---|---|
| 1) | గ్రామములోని మురుగుకాలువలు రిపేరు | రు 4000-00 | రు 200-00 |
| 2) | పూటుకూరురోడ్డునుండి హరిజనవాడ వరకు గ్రావెల్‌రోడ్డు వేయుట | రు 3300-00 | రు 165-00 |
| 3) | పార్లపల్లి అరుంధతీయవాడనుండి గ్రావెల్‌రోడ్డు వేయుట | రు 1500-00 | రు 75-00 |
| 4) | మహాలక్ష్మమ్మవీధికి గ్రావెల్‌రోడ్డువేయుట | రు 2500-00 | రు 125-00 |
| 5) | మన్నెం రమణయ్య వీధికి గ్రావెల్‌రోడ్డు వేయుట | రు 1200-00 | రు 60-00 |
| 6) | హరిప్రసాద్‌రెడ్డి ఇంటివద్దనుండి మహాలక్ష్మమ్మ దేవాలయంవరకు గ్రావెల్ రోడ్డు వేయుట | రు 1000-00 | రు 50-00 |
| 7) | మన్నెం రమణయ్య వీధిలో సరితికాల్వ నిర్మాణము | రు 2000-00 | రు 100-00 |
| 8) | కరణాలవీధికి గ్రావెల్‌రోడ్డు వేయుట | రు 700-00 | రు 35-00 |
| 9) | సభాపతినాయుడువీధికి సవితికాలువకట్టి గ్రావెల్‌రోడ్డు వేయుట | రు 1050-00 | రు 52-50 |
| 10) | పార్లపల్లి హరిజనవాడ వీధులు గ్రావెల్ చేయుట. | రు 4000-00 | రు 200-00 |

పార్లపల్లి

అడపాల సుబ్బారెడ్డి
సర్పంచ్ పార్లపల్లి


ఉత్తమాభిరుచులుగల ప్రేక్షకులకు పసందైన విందు, బాపు–రమణల

# భక్త కన్నప్ప

సోగ్గాడు, మగాడు, మస్తాగాడు, మొనగాడు వగైరా 'ఉత్తమపురుష' నాయకులు, రామచంద్ర నారాయణులు, కథాచార్య చక్రవర్తుల ఏలుబడిలో తిరుగుబడిగా సందరోజులకు తక్కువగాకుండా హాల్మార్కం కలెక్షన్లతో, హాల్మార్కం పెంచితరిమిన చిందులు తొక్కుతున్న ఈ రోజుల్లో సినిమాను కళానందాయకంగా, వినోదాత్మకంగా ఉపయోగించుకునే దర్శకులు చెదురుమదురుగా కనబడుతున్నారు. ఈ గర్హిత వాతావరణంలో బాపు – రమణల జంట అడపాదడపా తెలుగు సినిమాను 'మృతసంజీవని'తో బ్రతికించుకుంటున్నారు. గోపీకృష్ణమూవీస 'భక్తకన్నప్ప' ఈజంట నేతృత్వంలో ముక్కంటి దేవరకు నేత్రదానంతోపాటు, ప్రేక్షకులకు కన్నుల పండుగ చేస్తున్నాడు.

బాపు – రమణల సినిమాల్లో కథను గురించి చెప్పుకోనక్కరలేకున్నా, ఈసారి కథను ఏకాంత్ర పోకడలో నడిపించారన్నది ప్రేక్షకుల ఉత్సాహం. వీరి ప్రత్యేకత! అందుకు 'సాక్ష్యం'గా బంగారు పిచ్చుకనుంచి నిన్నటి ముత్యాలముగ్గువరకు తీసిన సినిమాలే నిదర్శనాలు. అయినా టూకీగా కథ చెప్పుకుంటే అంతో ఇంతో పుణ్యం. శ్రీ కాళహస్తి మాహాత్మ్యం కదా!

పాశుపతముకోరి, పార్థుడు తపసు చేసి, పరమశివుణ్ణి మెప్పించి, అస్త్రంతో పాటు రాబోయేజన్మలో తిన్నడుగా జన్మించి శివసాయుజ్యంపొందే వరం పొందుతాడు. తిన్నడిని, కొయదొరలు శక్తిప్రసాదంగా భావించి, పెంచి పెద్దచేస్తారు. తిన్నడు 'కంచసిరి, కన్నగుసాతో ప్రతర్ధి పల్లెన్ను ఓడించి, కొండదొర కూతురు నీలను వివాహమాడతాడు. విగ్రహారాధన, మూఢనమ్మకాలుమీద విశ్వాసం లేని తిన్నడు గిరిజనుల్యాలకి తిలోదకాలిచ్చి నీలతో శ్రీ కాళహస్తి క్షేత్రప్రాంతం చేరుకుంటాడు.

**నవత**

అరచేతిలో వైకుంఠాన్ని చూపించే కైలాసనాథశాస్త్రి 'కటాక్ష' వీక్షణాలు నింపుదవడతాయి. తిన్నడి కండబలం ముందు తోకముడిచిన శాస్త్రులవారు, దుర్బుద్ధులతో తిన్నడిమీద అన్యాయాన్ని వ్రాలంపోరం దొంగతనం మోపుతారు. శివరాత్రి పర్వదినాన, శివుడి మహిమవలన నాస్తికత్వం వదలి, ఆస్తికుడిగా పరివర్తన చెందిన తిన్నడు భక్తిపారవశ్యంలో నేరారోపణలకు ఉలకడు, పలకడు. కాశీ తనతండ్రి కైలాసనాథశాస్త్రి నిజస్వరూపం బైటపెట్టి తిన్నడి నిర్దోషిత్వాన్ని నిరూపిస్తాడు. తిన్నడు 'అహం' వదిలి బంధవిముక్తుడై

—తరువ 10వ పేజీలో


CTC

Garuda

## గరుడ చిట్ & ట్రేడింగ్ కంపెని ప్రైవేట్ లి.,

రిజిష్టర్డు ఆఫీసు:
86, హిల్‌రోడ్డు, బాంద్రా, బొంబాయి-400050

సెంట్రల్ ఆఫీసు:
115-D మౌబ్రేస్‌రోడ్డు, మద్రాసు-600018

నెల్లూరు బ్రాంచి:
6/44 పప్పులవీధి, నెల్లూరు-524002.

## ప్రకటన

మా 2-వ వార్షికోత్సవ సందర్భమున
మేము కొత్తగా

**రూ. 10,000, రూ. 5,000**

సీరీస్ చిట్లును ప్రారంభించుచున్నామని
తెలుపుటకు సంతోషించుచున్నాము.
ఇతర వివరములకు మాబ్రాంచిఆఫీసులో విచారించండి.

IMAC.

